ఈ-ఔషధి వర్క్‌షాపులో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

వైద్య శాఖ ఉద్యోగులు సమన్వయంతో
పని చేయాలి : డీఎంహెచ్‌వో అప్పయ్య

వరంగల్, జనవరి 11 : వైద్యులు, ఫార్మాసిస్టులు, నర్సింగ్ ఆఫీసర్లు సమన్వయంతో పని చేయాలని డీఎంహెచ్‌వో అప్పయ్య అన్నారు. శనివారం కేయూ ఫార్మసీ కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ-ఔషధి వర్క్‌షాపులో ఆయన మాట్లాడుతూ.. సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి 568 రకాల మందులు పీహెచ్‌సీలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్నదన్నారు. 330 రకాల మందులు పీహెచ్‌సీలు వినియోగించుకోవచ్చన్నారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఫార్మాసిస్ట్ ఉప్పు భాస్కర్‌రావు మాట్లాడుతూ.. ప్రతి జిల్లాలో సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఏర్పాటు చేసి మందుల సరఫరా జరుగుతున్నదన్నారు. వర్క్‌షాపులో టీవీవీపీ సూపరింటెండెంట్ గౌతం చౌహన్, జీహెచ్‌ఎం ఆర్‌ఎం అంబరీష్, డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయకుమార్, కేయూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, ఫార్మాసిస్టులు సుదర్శన్‌గౌడ్, కంద గట్ల శరత్‌బాబు, నళిని, డెమో అశోక్‌రెడ్డి, స్టాటిస్టికల్ అధికారి ప్రసన్నకుమార్, మాధవరెడ్డి, రజినీకాంత్, క్రాంతి పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి గీత కార్మికుడి ఆత్మహత్య

కమలాపూర్, జనవరి 11 : మండలంలోని కన్నూరు గ్రామానికి చెందిన గీత కార్మికుడు రావుల మొగిలి (55) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ హరికృష్ణ శనివారం తెలిపారు. మొగిలి కొంత కాలంగా కిడ్నీ నొప్పితో బాధపడుతున్నాడు. ఉదయం కిడ్నీ నొప్పి ఎక్కువవడంతో భరించలేక గ్రామంలో పురుగుల మందు తాగాడు. గమనించిన గ్రామస్తులు కుటుంబ సభ్యులకు చెప్పడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కొడుకు అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

దివ్యాంగులకు కృత్రిమ కాళ్ల పంపిణీ

హనుమకొండ చౌరస్తా, జనవరి 11 : రోటరీ క్లబ్ ఆఫ్ హనుమకొండ, రోటర్ క్లబ్ ఆఫ్ ఖమ్మం సంయుక్త ఆధ్వర్యంలో జంధ్యం దివాకర్, కోట సుమన్‌రెడ్డి(యూఎస్ఏ) ఆర్థిక సహకారంతో పబ్లిక్ గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో 110 మంది దివ్యాంగులకు కృత్రిమ పాదాలు అందించారు. ప్రతి సంవత్సరం క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు కృత్రిమ పాదాలను ఉచితంగా అందజేస్తున్నామని అధ్యక్షుడు శారు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, కోశాధికారి విజయ్‌కుమార్, రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సభ్యులు సాంబశివరావు, రంగారావు పాల్గొన్నారు.

కృత్రిమ కాళ్లను పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

ఏడాదిగా ఎదురుచూపులే..

- కంకర పోశారు.. వదిలేశారు..
- సంవత్సరమైనా రోడ్డు నిర్మాణం చేపట్టని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

న్యూశాయంపేట-భట్టుపల్లి రోడ్డుపై పోసిన కంకర

న్యూశాయంపేట, జనవరి 11 : కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్ల తరబడి ఎదురుచూసిన రోడ్డుకు మోక్షం లభించిందనుకుంటే అలాగే వదిలేశారు. కంకర పోశారు.. ఏడాదిగా అలాగే వదిలేయడంతో వాహనదారులు, స్థానికులకు ఇక్కట్లు తప్పడం లేదు. న్యూశాయంపేటలోని కోటచెరువు రోడ్డు అధ్వానంగా మారింది. దీంతో వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై కంకర పోసి ఏడాది దాటినా అటు వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. అధికారులూ పట్టించుకోవడం లేదు. ఆ రోడ్డు గుండానే నిత్యం రైతులు, ప్రజలు పొలాల వద్దకు, వరంగల్ ఉర్సుగుట్ట, భట్టుపల్లి ప్రాంతాలకు వాహనాలపై ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. రోడ్డుపైనే కంకరపోసి వదిలేయడంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాల బారినపడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. దుమ్ము, ధూళితో రోగాలపాలవుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డు పనులు వెంటనే పూర్తి చేసి వాహన దారుల కష్టాలను తీర్చాలని కోరుతున్నారు.

వెంటనే రోడ్డు వేయాలి..
- పెరుగు సురేశ్, స్థానికుడు

రోడ్డు వేసేందుకు సంవత్సరం క్రితం కంకర పోశారు. ఆ రోడ్డు గుండా వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడంలేదు. ఏడాదైనా ఇంకా పనులు ముందుకు సాగడం లేదు. న్యూశాయంపేట నుంచి భట్టుపల్లికి ఈ రోడ్డు మార్గం ద్వారానే రైతులు పొలాల వద్దకు వెళ్తారు. కాంట్రాక్టర్, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి రోడ్డు పనులు పూర్తిచేయాలి

కమలాపూర్‌లో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

అటు ఎంపిక.. ఇటు వ్యతిరేకం
బీజేపీ మండలాధ్యక్షుడి ఎంపికపై వర్గపోరు

కమలాపూర్, జనవరి 11 : భారతీయ జనతాపార్టీ మండలాధ్యక్షుడి ఎంపికపై వర్గపోరు నడుస్తోంది. మండలాధ్యక్షుడిగా ర్యాకం శ్రీనివాస్ ఎంపిక ఖరారైనట్లు సమాచారం అందుకున్న ఈటల వర్గం శనివారం మధ్యాహ్నం హడావుడిగా ప్రెస్‌మీట్ పెట్టి కార్యకర్తల అభిప్రాయాలు సేకరించకుండా మండలాధ్యక్షుడిని ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మండలాధ్యక్షుడిగా ర్యాకం శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా బండారి సుధాకర్‌ను నియమించినట్లు ప్రకటించారు. అయితే మండలాధ్యక్షుడి ఎంపికను ఈటల వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుండడం ప్రెస్‌మీట్‌తో బట్టబయలైంది. మండలంలో బండి సంజయ్ వర్సెస్ ఈటల రాజేందర్ వర్గంగా కార్యకర్తలు నాయకులు పనిచేస్తుండడంతో భవిష్యత్‌లో ఏం జరుగుతుందోననే చర్చ నడుస్తున్నది.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, జనవరి 11 : హనుమకొండ టౌన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నక్కలగుట్ట సబ్‌స్టేషన్ పరిధిలోని వినాయకనగర్, సర్క్యూట్ గెస్ట్‌హౌస్ రోడ్డు, జిల్లా కోర్టు, వరంగల్ కలెక్టరేట్, కేఎల్‌ఎన్ రెడ్డి కాలనీల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, వడ్డేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని పీజీఆర్ అపార్ట్‌మెంట్స్, పీజీఆర్ జువెల్ గార్డెన్ ఏరియాల్లో 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

సంక్రాంతికి ఊరెళ్తుంటే జాగ్రత్తలు పాటించండి

కాజీపేట, జనవరి 11 : సంక్రాంతి పండగకు ఊరెళ్తున్న ప్రతి ఒక్కరు ఇంటి భద్రతపై తప్పకుండా జాగ్రత్తలు పాటించాలని సీఐ సుధాకర్‌రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన కాజీపేట మాట్లాడుతూ.. ఊరు వెళ్లే ముందు పేపర్, పాల వాళ్లకు తిరిగి వచ్చే వరకు ఇంటికి రావొద్దని చెప్పడంతో పాటు విలువైన వస్తువులు లాకర్లలో పెట్టుకోవాలన్నారు. సీసీ కెమెరాలు పని చేస్తున్నాయో? లేదో చూసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఊరికి వెళ్తున్నట్లు సమాచారం ఇవ్వాలని కోరారు.

డాక్టర్ అనితారెడ్డికి లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు

అవార్డు అందుకుంటున్న అనితారెడ్డి

హనుమకొండ, జనవరి 11 : వరల్డ్ వైజ్ కన్జ్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ అండ్ అడ్వైజర్, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితారెడ్డి ఇండో గ్లోబల్ యూనివర్సిటీ నుంచి లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. న్యూఢిల్లీలో ఇండో గ్లోబల్ యునివర్సిటీ వారు నిర్వహించిన కార్యక్రమంలో అతిథులు బేసిమ్ ఎఫ్ హెలెన్, కౌన్సిలర్ ఆఫ్ ఎంబసీ పాలస్తీనా షమీమ్ అహ్మద్ ఎన్‌ఐఎల్‌ఎం యునివర్సిటీ వైస్ చాన్స్‌లర్ రాజీవ్ మిశ్రగాల్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. వినియోగదారులు రక్షణ చట్టంపై వందల సంఖ్యలో అవగాహన సదస్సులు, సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు ఈ అవార్డు అందించామని నిర్వాహకులు తెలిపారు. అవార్డు రావడానికి కృషి చేసిన ఫౌండర్, చైర్మన్ రామానుజ స్వామికి అనితారెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.

బాల వికాస శౌరిరెడ్డికి ప్రైడ్ ఆఫ్ ఇండియా..

అవార్డు అందుకుంటున్న బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరిరెడ్డి

కాజీపేట, జనవరి 11 : తెలుగు రాష్ట్రాల్లో ఉత్తమ సేవలు అందించినందుకు కాజీపేట బాల వికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరిరెడ్డికి ఏఎస్ఎస్ ఐఎస్ సంస్థ ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డును ప్రదానం చేసింది. శనివారం చిలకలూరిపేటలో సంస్థ అధ్యక్షుడు రవి, ఎఫోర్ట్స్ సంస్థ ఫౌండర్ మోహన్ రావు శౌరిరెడ్డికి అవార్డు అందజేశారు.

దేశాభివృద్ధికి లాల్ బహుదూర్ శాస్త్రి కృషి

కాజీపేట, జనవరి 11 : మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి దేశాభివృద్ధికి నిస్వార్థంగా కృషి చేశారని కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. కాజీపేట రైల్వే ఈఎల్ఎస్ క్వార్టర్స్‌లో తెలంగాణ రైల్వే ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో శాస్త్రి 59వ వర్ధంతి శనివారం నిర్వహించారు. మాజీ ప్రొఫెసర్ వెంకటనారాయణ లాల్ బహుదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్, చైర్మన్ దేవులపల్లి రాఘవేందర్, కొండ్ర నర్సింగరావు, నాయకులు గుర్రపు సుధాకర్ రావు, రమేశ్, భాస్కర్, రవీందర్, సాయిరాజ్, మాధవరావు, ప్రవీణ్, నవీన్, కరుణాకరచారి, రాజయ్య, సురేశ్‌కుమార్, సదాశివరెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, GUDIPELLY DHARMA REDDY (Old Name) S/o GUDIPELLY CHANDRA REDDY, R/o H.No. 2-86, NACHINAPALLE, DUGGONDI, WARANGAL District 506331,TS. Have changed my name as GUDIPELLI DHARMAREDDY (New Name) S/o GUDIPELLY CHANDRA REDDY.
NTW-000

PLOTS FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

వృద్ధాశ్రమము

★హన్మకొండ వడ్డెపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9848444020, 9110551507
NTW-326547

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

రైతు భరోసా రూ.15వేలు ఇవ్వాల్సిందే..

నిరసన తెలుపుతున్న రైతు నాయకులు

ఎల్కతుర్తి, జనవరి 11 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా రైతు భరోసా కింద రూ. 15వేల పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఎల్కతుర్తి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన సమితి నాయకులు అనంతరం మాట్లాడుతూ.. రైతు ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రైతు భరోసాలో కోతలు విధించడం సరికాదన్నారు. అలాగే రూ. 2లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. సన్న వడ్లకు చెల్లించే బోనస్ రైతులకు పూర్తిగా అందడం లేదని ఆరోపించారు. గత ప్రభుత్వం కరోనా కష్టకాలంలోనూ రైతుబంధు క్రమం తప్పకుండా అమలు చేసిందని గుర్తు చేశారు. సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు, జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్, మండలాధ్యక్షుడు కొప్పు తిరుపతి, నాయకులు కోదాటి రామారావు, నూనె రమేశ్, హింగె రవీందర్, స్వర్గం అనిల్, రాజు పాల్గొన్నారు.

గాజుల నిరంజన్‌ను అభినందిస్తున్న కాళీప్రసాద్ రావు

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

పరకాల, జనవరి 11 : కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నదని బీజేపీ నాయకుడు కాళీప్రసాద్‌రావు అన్నారు. పరకాల అర్బన్, రూరల్ అధ్యక్షులుగా గాజుల నిరంజన్, కాసగాని రాజ్‌కుమార్ ఎన్నికైన సందర్భంగా పరకాల పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన మండల బాధ్యులు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. అనంతరం గాజుల నిరంజన్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన బీజేపీ రాష్ట్ర నాయకుడు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, కాళీప్రసాద్‌రావు, విజయచందర్‌రెడ్డి, సిరంగి సంతోష్, కాచం గురుప్రసాద్, ఆర్‌పీ జయంత్‌లాల్, దేవునూరి మేఘనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ముల్క ప్రసాద్, పూర్ణాచారి, రాజభద్రయ్య, భిక్షపతి, విజయ్‌కుమార్, పురుషోత్తం, రాంబాబు, యర్రం రామన్న, శారద, సంగీత, నరేశ్ పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో ఫీజుల వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలి

వరంగల్, జనవరి 11 : ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు అందిస్తున్న సేవలు, వాటికి సంబంధించిన ఫీజుల వివరాలతో బోర్డులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ రవీందర్ నాయక్ అన్నారు. శనివారం ఆయన డీఎంహెచ్‌వో అప్పయ్యతో కలిసి రోహిణి, ఏకశిల దవాఖానల్లో తనిఖీలు నిర్వహించారు. క్యాజువాలిటీ, ఐసీయూ వార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. లేబరేటరీల్లో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దవాఖానలు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ పాటించాలని, ఫైర్ సేఫ్టీ ఉండాలన్నారు. చికిత్స పురోగతిని ఎప్పటికప్పుడు రోగుల సహాయకులకు తెలపాలన్నారు. కార్యక్రమంలో స్టాటిస్టికల్ అధికారి ప్రసన్నకుమార్, డెమో అశోక్‌రెడ్డి, విప్లవ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉడుతల వేటగాడి అరెస్టు

శాయంపేట, జనవరి 11 : ఉడుతలు పడుతున్న వేటగాడిని అరెస్టు చేసినట్లు ఫారెస్టు డిప్యూటీ రేంజర్ మైసయ్య శనివారం తెలిపారు. హుజూరాబాద్ మండలం కందుగులకు చెందిన నరాల రాజయ్య మండలంలోని కొప్పులలో నివాసం ఉంటున్నాడు. శాయంపేటలోని దేవుని చెరువు దగ్గర ఉడుతలను రాజయ్య వేటాడుతుండగా ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ జిల్లా సభ్యుడు మారపల్లి సునీల్ అడ్డుకుని తమకు సమాచారం ఇవ్వగా, అక్కడికి చేరుకుని వేటగాడిని అరెస్టు చేసి వల, వేట కొడవలిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

నిట్‌లో మైక్రోస్కోపీపై వర్క్‌షాప్

హనుమకొండ చౌరస్తా, జనవరి 11 : వరంగల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఐఐటీ హైదరాబాద్ క్లస్టర్‌కు డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ(డీఎస్టీ) ద్వారా సాథీ పథకం కింద రూ.60 కోట్ల గ్రాంట్ ప్రదానం చేశారు. ఐఐటీ హైదరాబాద్ క్లస్టర్‌లో భాగస్వామిగా ఉన్న ఇన్‌స్టిట్యూట్‌లో వరంగల్ నిట్ కూడా ఒకటి. కాగా, సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా సాథీ ప్రాజెక్ట్ కింద ఐఐటీ హైదరాబాద్‌లో స్థాపించిన కో రిలేటివ్ మైక్రోస్కోపీ సౌకర్యంపై నిట్‌లో వర్క్‌షాప్ నిర్వహించారు. సాథీ కో-ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ప్రొఫెసర్ శౌర్య దత్తాగుప్తా మాట్లాడుతూ.. రూ.కోటి నుంచి రూ.30 కోట్ల విలువైన అధునాతన మైక్రోస్కోపీ సాధనం ఇప్పుడు నిట్ విద్యార్థులకు అందుబాటులో ఉందన్నారు. ప్రొఫెసర్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా మాంటిస్సోరి ప్రైమ్ మూడో వార్షికోత్సవం

హసన్‌పర్తి, జనవరి 11 : ఎల్లాపూర్ శివారులోని మాంటిస్సోరి ప్రైమ్ స్కూల్ మూడో వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగరాజు, పాఠశాల చైర్మన్ జోస్ నెడుంతుండం, వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేటి పౌరులే రేపటి నాయకులవుతారన్నారు. కాగా, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పాఠశాల డైరెక్టర్లు బైజువర్గీస్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థులు

జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభిస్తున్న పాఠశాల చైర్మన్, ఎమ్మెల్యే

నేడు కలెక్టరేట్‌లో మంత్రి పొంగులేటి సమీక్ష

హనుమకొండ, జనవరి 11 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, కలెక్టర్ల కార్యాచరణ తదితర అంశాలపై ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమీక్షలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొననున్నారు.

స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

ఆత్మకూరు, జనవరి 11 : ప్రభుత్వం కులగణన చేసి చేతులు దులుపుకోకుండా బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈ నెల 19న 'రచ్చబండ కాడ రచ్చ చేద్దాం.. రాజ్యాధికారాన్ని సాధిద్దాం' అనే నినాదంతో జనగామ జిల్లా ఖిలాషాపూర్ నుంచి సైకిల్ యాత్ర చేపట్టనున్నట్లు రజక రిజర్వేషన్ పోరాట సమితి (ఆర్ఆర్‌పీస్) రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే అన్నారు. నాగయ్యపల్లి గ్రామంలో కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం 17 రోజుల పాటు దీక్ష చేసిన కుమార్ గాడ్గేను డీబీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేశ్ పాల్గొన్నారు.

కొత్తకొండ జాతర ఏర్పాట్ల పరిశీలన

భీమదేవరపల్లి, జనవరి 11 : కొత్తకొండ వీరభద్రస్వామి జాతర ఏర్పాట్లను శనివారం ఇంటెలిజెన్స్ ఎస్పీ భాస్కర్ పరిశీలించారు. ఆలయంలో భక్తుల దర్శనం కోసం పకడ్బందీగా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. దర్శనం కోసం భక్తులు దూసుకురాకుండా పోలీసులు, ధర్మకర్తలు, వలంటీర్లు సేవలందించాలని చెప్పారు. ఆలయ ఈవో కిషన్‌రావు, ఇంటెలిజెన్స్ డీఎస్పీ సత్యనారాయణ, సీఐ జితేందర్‌రెడ్డి, ఎల్కతుర్తి సీఐ రమేశ్, ఎస్సై సాయిబాబు ఉన్నారు.

హైవేపై ముళ్ల చెట్ల తొలగింపు

శాయంపేట, జనవరి 11 : మండలంలోని మందారిపేట నుంచి గూడెప్పాడ్ 353సీ జాతీయ రహదారిపై మూల మలుపుల వద్ద ప్రమాదరకంగా ఉన్న ముళ్ల చెట్లను పోలీసులు శనివారం తొలగించారు. మాందారిపేట సమీపంలోని కస్తూర్బా విద్యాలయం నుంచి గూడెప్పాడ్, శాయంపేటకు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించినట్లు ఎస్సై పరమేశ్ తెలిపారు.

పద్మాక్షి కాలనీలో పోలీసుల కార్డన్ సెర్చ్

సుబేదారి, జనవరి 11 : హనుమకొండ పోలీసు స్టేషన్ పరిధిలోని పద్మాక్షి కాలనీలో శనివారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి కాలనీ వాసులను హెచ్చరించారు. కార్యక్రమంలో హనుమకొండ, కేయూసీ, సుబేదారి ఇన్‌స్పెక్టర్లు సతీశ్, రవికుమార్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

క్రెడాయి ప్రాపర్టీ షో ప్రారంభం

కాజీపేట, జనవరి 11 : పట్టణంలోని పీజీఆర్ గార్డెన్స్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న క్రెడాయి ప్రాపర్టీ షో మూడో ఎడిషన్‌ను శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సొంత ఇంటి కలను సాకారం చేసుకొనేందుకు క్రెడాయి సంస్థ అద్భుత వేదిక అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొంతమేర రియల్ ఎస్టేట్ రంగం వెనక్కి తగ్గిందని, రానున్న రోజుల్లో డబుల్ స్పీడ్‌తో పెరుగుతుందన్నారు. అలాగే కార్పొరేట్ దవాఖాన యాజమాన్యాలు ఆరోగ్యశ్రీ సేవలను బంద్ చేయొద్దని విజ్ఞప్తి చేశారు. దవాఖానల యాజమానులకు ఉన్న పాత బకాయిలను ప్రభుత్వం అందించేందుకు కృషి చేస్తుందన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేట్ రవాణా సంస్థలు ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేయొద్దని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్టీఏ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ ఈసీ మెండర్ ఈవీ శ్రీనివాస్, క్రెడాయి సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ప్రేమ్ సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

తాటిచెట్టుపైనే గుండెపోటుతో గీత కార్మికుడి మృతి



తాటిచెట్టుపైన యాదగిరి మృతదేహం

నయీంనగర్, జనవరి 11 : తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న గీత కార్మికుడు చెట్టుపైనే గుండెపోటుకు గురై మృతిచెందాడు. ఈ ఘటన శనివారం 56వ డివిజన్ గోపాలపురం పరిమళ కాలనీలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. సిద్దాపూర్ గ్రామానికి చెందిన బైరగోని యాదగిరి గౌడ్(63) తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా గుండెపోటుకు గురయ్యాడు. తాటిచెట్టుపై మృతి చెంది వేలాడుతుండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. యాదగిరికి కుమారుడు, భార్య ఉన్నారు.

పూర్వవిద